

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 23, ఆగస్టు 2025 పేజీలు - 8


# దాదాపు 500 మందికి ఉద్యోగాలు అందజేశాం

## బావోగ్వేధానికి గురైన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ నందు.. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలోనీ భూ నిర్వాసితులు ఆర్ఓఎఫ్ఆర్ బాధితులకుఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆర్ అండ్ బి శాఖ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,మిర్యాలగూడ శాసనసభ్యుల బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ చేతుల మీదుగా 325 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ జెన్కో ఉన్నత అధికారులు,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం గత పాలకులు ఇచ్చిన మాటను నెరవేర్చకుండా పవర్ స్టేషన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన వందల మంది కుటుంబాలను నిర్లక్ష్యం చేసినప్పటికీ మన ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే మేము ఇచ్చిన మాటను నెరవేరుస్తూ బాధిత కుటుంబాలకు అందరికీ ఉద్యోగ నియామక పత్రాలు అందజేసి వారి అందరి కుటుంబాల్లో వెలుగులు నింపినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, మంత్రులకు మా ప్రజా ప్రభుత్వానికి మా మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరి తరుపున ప్రత్యేక హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తునామన్నారు.అలాగే గత కొన్ని నెలలుగా ఎన్నోసార్లు మీటింగ్స్ ఏర్పాటు చేసి ప్రత్యేక శ్రద్ధతో ఈ ఉద్యోగాలు రావడానికి కృషి చేసిన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌కు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటివరకు మన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత దాదాపు 500 మందికి ఉద్యోగాలు కల్పించినందుకు మిర్యాలగూడ శాసనసభ్యుడిగా ఎంతో గర్వపడుతున్నానని భావోద్వేగానికి గురయ్యారు. ఆలాగే దామరచర్ల మండలంలో అనేక మారుమూల గ్రామాలు ఉన్నాయి చుట్టూ అనేక పరిశ్రమలు ఉన్నపటికీ అభివృద్ధిలో మాత్రం వెనకబడి ఉన్నాయన్నారు. కావున సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా గ్రామాలలో మంచినీటి సదుపాయం, స్కూల్స్, హాస్పిటల్స్, రోడ్లు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# కమిషన్ల కోసమే యూరియా కొరత

## డా. నాగం వర్షిత్ రెడ్డి

నలగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : కమిషన్ల కోసమే జిల్లాలో యూరియా కొరత కాంగ్రెస్ నాయకులు సృష్టిస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ముందు బిజెపి కిషన్ మోర్చ ఆధ్వర్యంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, యూరియా పర్సన్ తీర్చాలని కలెక్టరేట్ కార్యాలయ ఏవో మోతిలాల్ నాయక్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వసిత్ రెడ్డి మాట్లాడుతూ గత 10 ఏళ్లలో లేని కొరత ఇప్పుడు ఎక్కడిదని, కాంగ్రెస్ కావాలనే కేంద్రంపై విమర్శలు చేస్తున్నరని అన్నారు. జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం రైతులు పోరుబాట పడితే, యూరియా ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్షంగా వ్యహరిస్తుందన్నారు.రైతులు పొలాల్లో ఉండాలి, కానీ బజార్లో కాదని వ్యవసాయ మంత్రి సోయి లేదని విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కమీషన్ల దందా వల్లనే జిల్లాలో యూరియా కొరత ఏర్పడిందన్నారు.మంత్రులకు కమీషన్ల మీద ఉన్న సోయి రైతులపై లేకపోవటం సిగ్గు చేటన్నారు.ఈ సీజన్‌లో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు మొత్తం 75వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం పడగా, ఇప్పటి వరకు 33 వేల మెట్రిక్ టన్నుల మాత్రమే వచ్చిందన్నారు. ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవటం, ప్రజాప్రతినిధుల పట్టింపులేని తనం వల్లనే జిల్లాలో యూరియా కొరత ఏర్పడిందన్నారు. ఒక్క బస్తాకు రూ.266 ఉంటే రైతులు రూ.400 పెట్టి బ్లాక్ లో కొనాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయకపోతే రైతలతో కలిసి బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, గోలి మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగడ్డం వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, నూకల వెంకటనారాయణ రెడ్డి, దేవి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతేపాక లింగస్వామి, మండల వెంకన్న, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, అశోక్ రెడ్డి,సీతా రాం రెడ్డి, మిర్యాల వెంకన్న, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, మంగలిపల్లి కిషన్,గుండా నవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకులుగుండ్లపల్లి శాంతి తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ పట్టణ 1 టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ





**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్లగొండ పట్టణ 1 టౌన్ పోలీస్ స్టేషన్ శుక్రవారం ఆకస్మిత తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీస్ స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతుల వివరాలు గురించి సిఐ రాజశేఖర్ రెడ్డిని అడిగి తెలుసుకన్నారు. రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ క్రైమ్ రికార్డ్, జనరల్ రికార్డ్సులు తనిఖీ చేసి, మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా, వారి పట్ల తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. స్టేషన్ పరిధిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్, పెట్రో కార్ డ్యూటీలో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్‌కి తక్షణమే స్పందిస్తూ, వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ పెట్రోలింగ్ సమయంలో, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. నేర నియంత్రణ, దొంగతనాల నివారానికి స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటు పై దృష్టి సారించి, సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, పిడియస్ రైస్ అక్రమ రవాణా, జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి, గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి, కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, సిఐ రాజశేఖర్ రెడ్డి, యస్.బి సీఐ రాము, యస్ఐలు గోపాల్ రావు, సైదులు, సతీష్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# ఆర్.కృష్ణన్న సత్యాగ్రహ దీక్షపోస్టర్ ఆవిష్కరణ

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ



నల్గొండ, మేజర్‌న్యూస్ : శుక్రవారం ఉదయం 11 గంటలకు బీపీ మండల్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్వి యాదవ్ పాల్గొని మాట్లాడుతూ 25వ తారీకు సోమవారం ఉదయం 10 గంటలకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గౌరవ రాజ్యసభ సభ్యులు పెద్దలు ఉద్యమ నేత ఆర్ కృష్ణన్న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఉదయం 10 గంటలకు సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా నల్లగొండ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీసీలు బిసి రాజకీయ నాయకులు వార్డు మెంబర్లు ఎంపీటీసీలు ఎంపీపీలు జడ్పిటిసిలు కౌన్సిలర్లు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ బీసీలకు స్థానిక సంస్థల్లో 42% విద్యా ఉద్యోగాల్లో ఆర్థికంగా బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అప్పుడున్న పిసిసి అధ్యక్షులు ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఎన్నికలకు పోవాలని పెద్ద ఎత్తున సత్యాగ్రహ దీక్ష తీసుకున్న సందర్భంలో అన్న ఆర్ కృష్ణ అన్నకు మద్దతుగా నల్లగొండ జిల్లా నుంచి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన అల్లివేణి యాదవ్, వెంకటేశ్వర్లు, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి పద్మ కోశాధికారి రమేష్ గౌడ్ అధికార ప్రతినిధి వెంకన్న గౌడ్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునస ప్రసన్న కుమార్ జిల్లా యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పల్ టెక్ ఫౌండేషన్ అండ

### - పల్ టెక్ ఫౌండేషన్ చైర్మన్ పల్ రెడ్డి రామ్ రెడ్డి

### - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మెటీరియల్ పంపిణీ



మునుగోడు, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో విద్యన భ్యసించే విద్యార్థులకు పల్ టెక్ ఫౌండేషన్ అండగా ఉంటుందని పల్ టెక్ ఫౌండేషన్ చైర్మన్ పల్ రెడ్డి రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పల్ టెక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు పదివేల రూపాయల విలువగల ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష సాధన మెటీరియలును 25 మంది విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పల్ టెక్ ఫౌండేషన్ చైర్మన్ పల్ రెడ్డి రామ్‌రెడ్డి మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు 8వ తరగతి వారికి ఎన్.ఎం.ఎం.ఎస్ ప్రతిభా పరీక్షలో పాల్గొనే వారికి స్టడీ మెటీరియల్ ను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తమ కుమారుడు అమెరికాలో అత్యున్నత స్థాయిలో ఉద్యోగ నిర్వహణ చేసి గ్రీన్ కార్డు హోల్డర్ అయి ఉండి కూడా ఉద్యోగాన్ని వదిలేసి మాతృదేశానికి వచ్చి పల్ టెక్ కంపెనీని ఏర్పాటు చేసి తమ ప్రాంతానికి సేవ చేయాలనే సేవా నిరతితో పల్ టెక్ ఫౌండేషన్ సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష యందు ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు కే.బాల ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి సేవా నిరతి కలిగిన మీ లాంటి సంస్థల సేవలు ఉపయోగపడతాయని మీ సేవా కార్యక్రమాలు మా పాఠశాలలో కొనసాగించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఫౌండేషన్ చైర్మన్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పల్ రెడ్డి ఫౌండేషన్ కార్యక్రమాల సమన్వయకర్త విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీపాల్ రెడ్డి నరసింహారెడ్డి, పాఠశాల గణిత ఉపాధ్యాయులు కొండేటి సత్తిరెడ్డి, ఎస్.రాజేశ్వర్, ఏ.రత్నయ్య, బాబురావు, ఉపేందర్, వెంకట్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అనురాగ్‌లో ఉద్యోగ అవకాశాల పై సదస్సు



కోదాడ, మేజర్‌న్యూస్ : అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్– ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యములో ఆపర్చునిటీస్ ఫర్ స్టూడెంట్స్ అండ్ ఫ్యాకల్టీ అనే అంశం మీద శుక్రవారం సెమినార్ నిర్వహించారు. కళాశాల ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ సెల్ కార్యక్రమములో భాగముగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ డిపార్ట్మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, ఇందిరా ప్రియదర్శిని అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విద్యార్థులకు కావల్సిన నైపుణ్యాలు వారికున్న ఉద్యోగావకాశాల మీద వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సురేష్ కుమార్ తుమ్మల మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వివిధ రంగాలలో ఉద్యోగాలు లేదా స్టార్టప్ కొరకు కావలసిన స్కిల్స్‌ను ఎలా అలవర్చుకోవాలో, బోధించారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకుని కేవలం సిలబస్ లో ఉన్న అంశాల మీదనే కాక తమ చుట్టూ వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ అంశాలలో కూడా పట్టు సాధిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు సెల్ఫ్ లెర్నింగ్ మోడ్‌లో ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో మరొక అతిథిగా పాల్గొన్న మేనేజ్మెంట్ స్టడీస్ ప్రొఫెసర్ వెంకట కృష్ణారెడ్డి బ్యాంకింగ్ మరియు ఆర్థిక రంగములలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విద్యార్థులకు ఉన్న అవకాశాలను గురించి ప్రసంగించారు. సీనియర్ అధ్యాపకులు డాక్టర్ జాన్ బాబు మాట్లాడుతూ సాఫ్ట్ వేర్ పరిశ్రమకు కావాల్సిన నైపుణ్యాలు మెరుగు పరచుకోవాలంటే, ఇంటర్నషిప్, ప్రాజెక్టు వర్క్ ఎంతో ఉపయోగపడతాయని, విద్యార్థులు ప్రొఫెషనల్ నెట్ వర్క్లో చురుకుగా వుండటం ద్వారా టెక్నాలజీ రంగములో జరుగుతున్న మార్పులను గమనించి వాటికి అనుగుణంగా అప్డేట్ చేసుకోవాలని, వివిధ ఇంటర్న్షిప్ అవకాశాలను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇనిస్ట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కోఆర్డినేటర్ యన్. చైతన్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలో చేపడుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం శుక్రవారం 82వ రోజుకు చేరింది. మున్సిపాలిటి పరిధిలోని 4 వార్డులోని రాజీవ్‌నగర్‌లో వార్డు ప్రజలకు తడిపొడి చెత్తపై, ఇంటిలో కంపోస్టు ఎరువు తయారు చేసుకునే విధానంపై మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి,అవగాహన కల్పించారు.మున్సిపల్ సిబ్బందిచే రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. 5వ వార్డులో చింతబండలో మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాసరావు,మున్సిపల్ కార్యాలయ, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్‌పిలు,ఎస్‌హెచ్‌జీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా వనభో జనాల జాతర



చింతలపాలెం,మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలో కాంగ్రెస్, సిపిఐ మిత్రపక్షాల ఆధ్వర్యంలో వనభోజనాల జాతరను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది సంప్రదాయంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి ప్రకృతి ఒడిలో ఆనందంగా గడుపుతూ చెట్ల నీడలో వనభోజనాలు చేసుకోవడం ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.ప్రతి ఏడాది వనభోజనాల రోజును ఎంతో ఆసక్తిగా ఎదురుచూసి బంధువులు, స్నేహితులతో కలిసి ఒకే చోట కలవడం, పాటలు ఆటలతో ఉత్సాహంగా గడపటం సాంప్రదాయంగా వస్తుందని ప్రజలు అంటున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు దొండపాటి వెంకటరెడ్డి, లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకటరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి రవి, సిపిఐ మండల నాయకులు చిత్తలూరి వీరబాబు, భాషా, కాంగ్రెస్ పార్టీ పెద్దలు కాకునూరి హనుమిరెడ్డి, వీరారెడ్డి శ్రీనివాసరెడ్డి, గంధం చంద్రయ్య, నరేందర్‌రెడ్డి,రాజశేఖర్‌రెడ్డి, సురేందర్, కాంగ్రెస్,సిపిఐ మిత్రపక్షాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

### - ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో ఆయన గ్రామంలో ఉన్న అన్ని వాడలలో తిరుగుతు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, లబ్ధిదారులకు గల సమస్యలు తమ దృష్టికి తీసుకురావలని అన్నారు. వికలాంగులు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న కుటుంబాలకు మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేయూతనందిస్తూ, బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో 50 బస్తాల సిమెంట్‌ను కూడా వికలాంగులకు అందిస్తామని ఆయన అన్నారు. గ్రామంలో మొదటగా ఇల్లు నిర్మాణం చేసుకుంటే వారికి పట్టు బట్టలు, యాటపోతును అందిస్తామని అన్నారు. దశలవారిగా ఇందిరమ్మ ఇళ్ల డబ్బులు వారి అకౌంట్లలో పడతాయని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఓంశివ ఫంక్షన్ హాల్‌లో లబ్దిదారులకు నూతనంగా వచ్చిన రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజవర్గంలో అర్హులైనవారందరికి ఇందిరమ్మ ఇళ్ళను దశలవారిగా అందిస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరినప్పటినుండి ప్రజల అవసరాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టుకుంటామని కాంగ్రెస్ నాయకత్వం శక్తివంచనలేకుండా కృషి చేసి ప్రజలకు చేరువయితామన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బైను రాజేష్ పైలెట్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిర్తి మల్లేష్, కాంగ్రెస్ నాయకులు చీర్ల సత్యనారాయణ,జూపల్లి శ్రీకాంత్, ముద్దం శ్రీకాంత్‌రెడ్డి,తిరుమల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మేల్యే మందుల సామేల్

తిరుమలగిరి మేజర్ న్యూస్ : తిరుమలగిరి మండల కేంద్రంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ దావాఖానల్లో చికిత్స పొందిన నియోజకవర్గంలోని 9మండలాలకు చెందిన 105 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.42 లక్షల 9 వేల విలువ గల చెక్కులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంబేద్కర్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌కు

# రీజినల్ స్టడీసెంటర్ మంజూరుకు కృషి

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి ధర్మానాయక్



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనుబంధంగా ఉన్న బిఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్‌కు రీజినల్ స్టడీ సెంటర్‌ను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బానోతు ధర్మానాయక్ అన్నారు. శుక్రవారం కోదాడ కేఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు అనుబంధంగా ఉన్న బిఆర్ అంబేద్కర్ ఓపెన్ ఎస్టీ స్టడీ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజినల్ సెంటర్ ఏర్పాటు వల్ల దూర విద్యలో చదివే సైన్స్ విద్యార్థు లకు ప్రాక్టికల్ తరగతుల కోసం నల్లగొండకు రాకుండా ఇక్కడే ప్రాక్టికల్ నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్య ద్వారా చదువు మధ్య లో మానేసిన వారు తిరిగి చదువులు కొనసాగించి ఉన్నత విద్య పూర్తిచేసే అవకాశం ఉందన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో కోయ, చెంచు వికలాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఎలాంటి కోర్సు ఫీజు చెల్లించ కుండా ఉన్నత విద్య చదువు కునే అవకాశం కల్పిస్తున్నామ న్నారు. కమిషనర్ దేవసేన, యూనివర్సిటీ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి ఆదేశాల మేరకు ప్రతి స్టడీ సెంటర్లో 500 మంది విద్యార్థులు చేరేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. రెగ్యులర్ విద్యా ర్థుల మాదిరిగా దూరవిద్య విద్యార్థులకు కూడా త్వరలో స్కాలర్షిప్ లు మంజూరు చేసేం దుకు ప్రభుత్వం అనుకూలంగా ఉందని త్వరలోనే విద్యార్థులకు ఆ సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్, స్టడీ సెంటర్ కౌన్సిలర్లు అడ్మిషన్లు పెంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం అడ్మి షన్లకు ఈనెల 30 చివరి తేదీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదసరాణి, జర్నలిజం ప్రొఫెసర్ యాదగిరి గౌడ్, వైస్ ప్రిన్సిపల్ చందా అప్పారావు, కోఆర్డినేటర్ జి సైదులు, బి సైదిరెడ్డి, అధ్యాపకులు శ్రీలత, ఫ్రాన్సిస్, ఎస్ఎం రఫీ, కే సైదులు, టి రాజు, సైదమ్మ, ఆకుల రాజు, జాక్టో సురేష్ నాయక్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# పాండురంగారావు చొరవతో విద్యుత్ సమస్యకు పరిష్కారం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలం లోని కాపుగల్లు గ్రామంలో వోల్టేజ్ సమస్యతో ఇబ్బం దులు పడుతున్న తాళ్ల మాన్యం రైతులు డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తావరపు పాండు రంగారావును కలిసి సమస్య గురించి చెప్పగా విద్యుత్తు డిఈతో మాట్లడి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు సపోర్ట్‌గా అదనంగా 63 కె.వి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు డిఈ వెంకటకృష్ణ, ఏడిఈ వెంకన్న, రూరల్ ఏఈ సైదా, లైన్ ఇన్స్పెక్టరు నర్సింహారావు, జెఎల్ ఏం.శ్రీనివాస్‌తోపాటు సమస్య పరిష్కారానికి సహకరించిన ముత్తవరపు పాండురంగరావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లూరి రవి, నంబూరి లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, కాసాని అప్పారావు బ్రాహ్మం, రామనాథం, గణపవరపు రాంబాబు, ముత్తవరపు సుబ్బారావు, కొండా సైదులు, నర్రా స్వామి, కాసాని ఉపేందర్, బాలేబోయిన నాగులు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కందుల సైదులు, బ్రాహ్మం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి వ్యక్తి మృతి





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో ప్రమాద వశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి వ్యక్తీ మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం గార్లపాటి రాములు అనే వృద్ధుడు 82 సంవత్సరాలు ఒంటరిగా జీవిస్తున్నారు. అర్ధరాత్రి ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలడంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు జెసిబి సహాయంతో కూలిపోయిన భవనాన్ని స్లాబ్‌ను లేపి చూడగా అప్పటికే చనిపోయినట్లు వారు తెలిపారు. మనవడు గార్లపాటి ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి పోలీసులు తెలిపారు.

# శ్రీరామ్ జీవిత భీమా పాలసీ దారు కుటుంబానికి ఆర్థిక ధీమా

### శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ నరేందర్




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : శ్రీరామ్ జీవిత భీమా పాలసీదారు కుటుంబానికి ఆర్థిక ధీమా కల్పిస్తుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ నరేందర్ అన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మిర్యాలగూడ బ్రాంచ్ లో చింతలచెరువు గ్రామానికి చెందిన గాదె సైదులు జీవిత బీమా పాలసీ తీసుకొని ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. మృతుడు గాదె సైదులు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో పిఏబి పాలసీ తీసుకొని రూ .66,311 రూపాయల ప్రీమియం చెల్లించడంజరిగింది.పాలసీదారుడు మృతి చెందడంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ అందించిన రూ.6 లక్షల, 61వెయ్యి పిలువగల బీమా చెక్కును శుక్రవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ నరేందర్, డివిజనల్ మేనేజర్ రాజిరెడ్డిల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో బీమా పాలసీ పొందిన ప్రతి ఒక్క కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక ధీమా ధీమా కల్పిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ భీమా పాలసీ పొంది తదనంతరం తమ కుటుంబాలకు ఆర్థికపరమైన భీమాను కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏరియా మేనేజర్ వెంపటి రాజేష్, వాకిటి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ కాంపాటి వెంకన్న, డెవలప్మెంట్ ఆఫీసర్ ఉల్లేందుల శ్రీనివాస్, ఏడాకుల అశోక్, రమేష్, రేణుక, లింగాల సైదులు తోపాటు ఏజెంట్ మిత్రులు చంద్రశేఖర్, ప్రవీణ్, సతీష్, వేంకటరెడ్డి, జానకి రాములు, సురేష్ బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ చేతుల మీదుగా క్యాష్ రివార్డు అందుకున్న సిఐ చరమందరాజు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలానికి చెందిన మర్డర్ కేసుకు చెందిన వ్యక్తి పెరల్‌పై బయటకు వచ్చిన వ్యక్తి ఆరు సంవత్సరాలుగా తప్పించుకుంటూ తిరుగుతున్న వ్యక్తిని పట్టుకుని కోర్టు ముందు ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించిన హుజూర్‌నగర్ సిఐ చరమందరాజును శుక్రవారం సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహా అభినందించి క్యాష్ రివార్డును అందచేశారు.

# వినాయక చవితి ఉత్సవాలను సామరస్యంగా జరపాలి

### – ఎసిపి మధుసుదన్ రెడ్డి

### – ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ ప్రతిమలు వద్దు మట్టి ప్రతిమలు ముద్దు

చౌటుప్పల్, మేజర్ న్యూస్ : రాబోయే వినాయక చవితి ఉత్సవాలను నిర్వహకులు సామరస్యంగా జరపాలని చౌటుప్పల్ ఎసిపి ఎన్ మధుసుదన్ రెడ్డి పేర్కోనారు. శుక్రవారం పట్టణంలోని బిఆర్‌కే వివాహ వేడుకల మందిరంలో రాచకొండ సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు మండలం లోని గణపతి ఉత్సవ కమిటి నిర్వహకుల అన్ని విభాగాల అధికారులతొ ముందస్తు సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అదనపు డిసిపి నంద్యాల నర్సింహ రెడ్డి, ఎసిపి పి మధుసుదన్ రెడ్డి, సిఐ జి మన్మథకుమార్, పురపాలక పరిశీలన అధికారి జి వెంకట్రాం రెడ్డి, ఎస్ఐ అజయ్ భార్గవ్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొని ప్రసంగించారు. వినాయక మండపం ఏర్పాటు చేసే ముందు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి అనుమతి పొందాలని తెలిపారు. రవాణకు అంతరాయం కలగకుండా స్థలం నిర్ణయించుకొవాలని అన్నారు. లౌడ్ స్పీకర్లు రాత్రి 10 గం॥ ల తర్వాత మ్రేగించొద్దని అన్నారు. డిజే సౌండ్ సిస్టం వాడ రాదని అన్నారు. వినాయక మండపం దగ్గర తప్పని సరి నిగా నేత్రలు అమర్చలని అన్నారు. మండపం వద్ద ఇద్దరు చూసే వ్యక్తులు నియమించాలని అన్నారు. పోలీస్ ల సూచన మేరకు సర్వైలెన్స్, ఎంట్రీ ఎగ్జిట్ కంట్రోల్ ఏర్పాటు చేయాలని అన్నారు. మతాల భావోద్వేగాలను ఇబ్బంది పెట్టకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. బ్యానర్‌లు, పోస్టర్లు, ప్రసంగాలు చేయోద్దన్నారు. నిమర్జన శోభయాత్ర సరళిని పోలీస్‌లకు ముందుగా తెలపాలని అన్నారు. నిమర్జనం సమయంలొ రవాణకు అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు. ప్రతి మండపంలొ ప్రథమ చికిత్స కిట్టును ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ పట్ట జాగ్రత్త వహించాలని అనాదికార లైన్లు వాడరాదని తెలిపారు. ప్రభుత్వం సూచించిన చెరువులల్లోనే నిమర్జనం జరపాలని అన్నారు. పర్యావరణానికి తోడ్పడే ప్రతిమలు ప్రతిష్టించాలని అన్నారు. సూచనలు ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు తప్పవని సూచించారు. సమావేశంలో వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, ఉత్సవ కమిటీల నిర్వహకులు, వివిధ పార్టీల నాయకులు, పాత్రికేయ విలేఖరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన అభ్యసనమే ఉన్నత స్థానాలకు దోహపడుతుంది

నేరేడుచర్ల/పాలకవీడు మేజర్‌న్యూస్: క్రమశిక్షణతో కూడిన అభ్యసనమే ఉన్నత స్థానాలకు దోహపడుతుందని, విద్యార్థులు ప్రతిభను పెంపొందించుకుని విజయాలను సాధించాలని మోటివేషన్ స్పీకర్ వీరవెల్లి శ్రీలత అన్నారు. శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని జాన్‌పహడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మోటివేషన్ క్లాసులను లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, గంధం శావయ్య, హెచ్‌ఎం కొండా లింగయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,శ్రీకాంత్,రమా,శ్రీనివాస్,అజారుద్దీన్, రవి, విజయ్‌కుమారి, ప్రభాకర్, అజీముద్దీన్, నగేష్ పాల్గొన్నారు.

# దివికేగిన ధ్రువతార

# దేశ్ముఖ్ జెన్నారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి

## తుంగతుర్తి రాజకీయ చరిత్రలో

## పలు పరిణామాలు తెచ్చిన మహనీయుడు

## నికార్సైన కాంగ్రెస్ పార్టీ

## అధినేత జెన్నారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి



నూతనకల్, మేజర్న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గ రాజకీయ చరిత్రలో అనేక పరిణామాలు తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీకి ఎదురు లేకుండా చేసి తాను నియమించిన వ్యక్తిని కాంగ్రెస్ శక్తిగా మార్చి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించిన మహనీయుడు దేశ్ముఖ్ జెన్నారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి.రాజకీయంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్రను వేసుకున్న తాను ఎమ్మెస్సీ అగ్రికల్చర్ లండన్లో చదువుకొని కూడా దేశంపై ప్రేమ, గ్రామం పై ఉన్న మక్కువ, ఇష్టంతో గొప్ప చదువును సైతం విడిచిపెట్టి స్వగ్రామం వచ్చి తనకు గల 700 ఎకరాల భూమిని సేద్యం చేయించుకుంటూ తనకంటూ ఒక శైలిని ప్రదర్శించి దేశంలోనే మామిడి పండ్లు పండించడంలో అగ్రగామి తోట ఎర్రపహాడ్ గ్రామంలో ఉన్నదని గుర్తింపు తెచ్చిన వ్యక్తి శ్యామసుందర్ రెడ్డి. గొప్ప భూస్వామి,దేశ్ముఖ్ అయినప్పటికీ గ్రామంలో నివసించిన మహనీయుడు,ప్రతిభావంతుడు, మహాత్మా గాంధీ చెప్పినట్లుగా గ్రామాలలోనే భారతదేశం నివసిస్తున్నదని నిరూపించి చూపించిన మహనీయుడు జెన్నారెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి. హైదరాబాద్లో గురువారం రాత్రి తన తుది శ్వాస విడిచారు.ఇటీవల చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరిన వారు చికిత్స పొందుతూ మృతి చెందారు.తాను జీవించి ఉన్నంతకాలం కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేసి అటు నియోజకవర్గంలో, ఇటు మండలంలో, గ్రామంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్రను వేసుకొని రాజకీయాన్ని కొనసాగించారు.వీరు బ్రిటిష్ వారి, రజాకార్ల, మావోయిస్టుల, నైజాం పరిపాలనలను సైతం చూసిన వ్యక్తి, గ్రామానికి, మండలానికి, నియోజకవర్గానికే కాకుండా రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారు.రెండు పర్యాయాలు శాసనసభ్యులుగా పోటీ చేశారు.ఆ తర్వాత తన సొంత బావమరిది అయిన రామ్ రెడ్డి దామోదర్ రెడ్డిని శాసనసభ్యులుగా నిలబెట్టి మూడు పర్యాయాలు శాసనసభ్యులుగా గెలిపించడంతో పాటు మంత్రిని చేయడంలో కీలకపాత్ర పోషించారు.సుమారు 100 సంవత్సరాల వయసు కలిగిన వారు నేటికీ స్వయంగా తన వాహనాన్ని డ్రైవింగ్ చేసుకుంటూ ప్రయాణించిన ఘటికుడు శ్యామసుందర్ రెడ్డి. అలాంటి గొప్ప మహనీయుని మరణ వార్త విని నియోజకవర్గంలోని, మండలంలోని, గ్రామంలోని ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు. ఆ మహనీయుని అంతిమయాత్ర స్వగ్రామమైన ఎర్ర పహాడ్ లో శనివారం 11 గంటలకు నిర్వహించబడుతుందని నియోజకవర్గ ప్రజలు, మండల ప్రజలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి అంతిమయాత్రను విజయ వంతంగా నిర్వహించి వారి ఆత్మకు శాంతి చేకూరేలా చూడాలని నియోజకవర్గ, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు కోరుతున్నారు.

# ఎంపిడబ్ల్యూ వర్కర్ కూలీలకు సన్మానం

నేరేడుచర్ల,మేజర్న్యూస్ః మండల పరిధిలోని పెంచికల్దిన్నె గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఎంపీడబ్ల్యూ వర్కర్, కూలీలను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు శాలువాతో సన్మానించడం జరిగింది.



# గ్రామీణాభివృద్ధి పనుల జాతర



పెన్పహాడ్, మేజర్న్యూస్ : పెన్పహాడ్ మండలంలో వివిధ గ్రామాలలో ఉపాధి పనుల జాతర గ్రామసభలు శుక్రవారం జరిగినాయి, కార్యక్రమంలో భాగంగా, మహమ్మదాపురం, సింగారెడ్డి పాలెం, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ జాతర గ్రామసభలు పంచాయతీ కార్యదర్శులు మహమదాపురంలో ఎస్ లావణ్య, సింగారెడ్డి పాలెంలో షేక్ అఖిల్, ఇరువురి పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జానయ్య, స్పెషల్ ఆఫీసర్ అనంతుల వెంకన్న ఇరువురు మాట్లాడుతూ ఉపాధి పనుల జాతరలో ఉపాధి హామీ ద్వారా చేపట్టే సీసీరోడ్లు నిర్మాణాలు, జీపీ భవనాలు, అంగన్వాడి సెంటర్ల నిర్మాణాలు, వ్యక్తిగత లబ్దిదారులకు ఉపయోగపడే బర్ల షెడ్లు, గొర్ల షెడ్ల నిర్మాణాలు, కంపోస్ట్ ఫిట్లు, చిన్న ఫాల్దిఫారాలు నిర్మాణం, రూట్ టాప్, ఇంకుడు గుంతలు, మొదలగు పనులు చేపట్టడడం జరుగుతుందని వారు తెలిపినారు. అనంతరం మహమ్మదాపురంలో 92,000ల నిధులతో నిర్మాణం పూర్తి అయిన పశువుల షెడ్డులను కొండేటి ప్రమీల, కొండేటి విజయ, చిన్నపంగి సలోమి, లబ్ధిదారులతో కలిసి పశువుల షెడ్లు ప్రారంభించినారు. అదే గ్రామానికి చెందిన ఎగ్గడి లావణ్య, సముద్రాల సూరమ్మ, సింగారెడ్డి పాలెం గ్రామానికి చెందిన పేర్ల గణేష్లకు మంజూరైన పశువుల షెడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించినారు, మండలంలో వివిధ గ్రామాలలో పశువుల షెడ్ల నిర్మాణం కొరకు, ఇంకుడు గుంతలకు, గొర్ల షెడ్లు నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపినారు.. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవి, ఈసీ మహేష్, టిఏ రామ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నరసయ్య, మేటు గోపి, కొండేటి తిరుపతయ్య, చిన్నపంగు సుధాకర్, సిలువేరు వెంకటేశ్వర్లు, కర్నాటి సైదులు పాల్గొన్నారు, సింగారెడ్డి పాలెం లో ఫీల్డ్ అసిస్టెంట్ రాయి జ్యోతి, ఆశ వర్కర్ వై.నాగమ్మ, వివిధ గ్రామాలలో రైతు సోదరులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత ఉపయోగించాలి

## ఏఈఓ పవన్

చండూరు, మేజర్న్యూస్ : మండలంలోని పుల్లెంల మరియు ఇడికూడా గ్రామాలలో వివిధ పంటలను పుల్లెంల ఏఈఓ పవన్ పరిశీలించడం జరిగింది, ఇందులో భాగంగా ప్రత్తి పంటకు డ్రోన్తో క్రిమిసంహారక మందులు పిచికారి చేయడాన్ని పరిశీలించి రైతులు వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించటం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అదే విధంగా పత్తి పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ పద్ధతులు మరియు నానో యూరియా గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నీలకంఠం జాని,పాలకూరి రాములు, బద్దుల గోపాల్, యాస వరలక్ష్మి తదితర రైతులు పాల్గొనటం జరిగింది.



# అభివృద్ధిలో అలసట లేని పద్మమ్మ

## - నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి సుడిగాలి పర్యటన

## - సుమారు 20 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

## కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ ప్రారంభం



కోదాడ, మేజర్న్యూస్ : నియోజకవర్గానికి కావాల్సిన అభివృద్ధి పనులు మంజూరు చేయించడం ఎంత సవాలో, వాటికి శంకుస్థాపనలు చేసి పనులు వేగంగా, నాణ్యతతో జరిగే విధంగా చూడటం అలసట లేకుండా ఎమ్మెల్యే పద్మమ్మ ముందుకు దూసుకుపోతుంది. అందులో భాగంగానే శుక్రవారం నియోజకవర్గం లోని దాదాపు అన్ని మండలాలలో సుమారు 20 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం మోతే మండలం నుండి ప్రారంభమైన కార్యక్రమాలు రాత్రి పొద్దుపోయే వరకు కోదాడ ప్రభుత్వాసుపత్రిలో జరిగిన కార్యక్రమంతో ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో భాగంగా మోతె మండలం, నామవరంలో సిఆర్ఆర్ నిధులు 4కోట్లతో నామవరం నుండి సీతానగరం వరకు రోడ్డుకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శంకుస్థాపన చేశారు. అదేవిధంగాపనుల జాతరలో భాగంగా మునగాల మండలంలో 80 లక్షలతో పలు అభివృధి పనులు ప్రారంభించారు. అనంతరం మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అక్కడినుండి నడిగూడెం మండలం, నారాయణ పురంలో సిసిఆర్ నిధులు 3.20 కోట్లతో నారాయణ పురం నుండి కెఆర్సిపురం వరకు ఉన్న బిటి రోడ్డు కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.అదేవిధంగా సిసిఆర్ నిధులు 2కోట్లతో కేశవా పురం నుండి వల్లాపురం వరకు ఉన్న బిటి రోడ్డు పనులు ప్రారంభించారు. ఆ తరువాత చిలుకూరు మండలం, చెన్నారిగూడెం లో సిసిఆర్ నిధులు 1.53 కోట్లతో చిన్నారిగూడెం నుండి మెయిన్ కెనాల్ వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. అదే మండలంలోని నారాయణ పురం లో సిసిఆర్ నిధులు 2.64 కోట్లతో నారాయణ పురం నుండి తొగర్రాయి వరకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. సిసిఆర్ నిధులు 1.08 కోట్ల తో చిలుకూరు నుండి జానకి నగర్ వరకు బిటి రోడ్డు పనులు ప్రారంభించారు. అదేవిధంగా అనంతగిరి మండలం, గొండ్రియాలలో ఎంజిఎన్ఆర్ఇజి ఎస్ నిధులు 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కోదాడ మండలం, ద్వారకుంటలో లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఆ తర్వాత చివరిగా రాత్రి పొద్దుపోయిన తర్వాత కోదాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో 3.15 కోట్ల నిధులతో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ మెషీన్ ప్రారంభించారు. సిటీ స్కాన్ మిషన్ ఏర్పాటుతో పేద ప్రజలకు వైద్యం మరింత చేరువయ్యింది. ప్రజలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమాలలో అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కోదాడకు చెందిన నాయకులు సుందరి వెంకటేశ్వర్లు, తూమాటి నాగిరెడ్డి, బాల్ రెడ్డితో పాటు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోను ఘనంగా సన్మానించిన వెదిరే విజయేందర్ రెడ్డి

మునుగోడు, మేజర్న్యూస్ : మునుగోడు మండలం నూతన ఎంపీడీవోగా పదవీ బాధ్యతలు స్వీకరించిన గంగుల యుగంధర్ రెడ్డిని మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన వెదిరే ఫౌండేషన్ ఉపాధ్యక్షులు వెదిరే విజయేందర్ రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోకు పూలబోకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మహ్మద్ ఆథర్ పర్వేజ్, మునుగోడు పంచాయతీ రాజ్ శాఖ ఏ.ఈ సతీష్ రెడ్డి, ఉపాధిహామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ జీడిమడ్ల మల్లేష్,కొంపెల్లి పంచాయతీ కార్యదర్శి స్వామి, గ్రామస్తులు సంకు శంకర్, నాంపల్లి కృష్ణ పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో

# గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలి





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో రాబోయే గణేష్ పండుగకు సంబంధించి పీస్ కమిటీ ఆఫీసర్ కోఆర్డినేషన్ మీటింగ్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో యాదాద్రి ఏసిపి శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ఈ శాంతియుత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకునేందుకు వినాయక ఉత్సవ కమిటీలు తగిన శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే విషయం పై అధికారులకు, వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వీరికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవో, యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్, ఎలక్ట్రిసిటీ ఏఈ, యాదాద్రి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, డాక్టర్, 120 మంది వరకు మండపం ఆర్గనైజర్స్ ముస్లిం పెద్ద మనుషులు హాజరు కాగా ఈ మీటింగ్‌లో రాబోయే గణేష్ పండుగ సంబంధించి విధివిధానాలను వీరికి తెలియ చేశారు.

***రాజపేట :*** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చుకోవాలని



సీఐ శంకర్ గౌడ్ అన్నారు. రాజపేట పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం గణేష్ ఉత్సవ నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతి యుతంగా జరుపుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. గణేష్ మండపంల వివరములను ప్రతి మండపం వారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాలను రోడ్లమీద ఏర్పాటు చేయవద్దని, అధిక శబ్దం చేసే డీజేలకు అనుమతి లేదన్నారు. మండపాలను పోలీసు, అధికారులు సిబ్బంది తరచూ తనిఖీ చేస్తారని అన్నారు. మండపాల వద్ద అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడితే మండప నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలన్నారు. వినాయ క చవితి నుంచి నిమజ్జనం వరకు పూర్తి బాధ్యతలను నిర్వాహకులు తీసుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై అనిల్ కుమార్, గణేష్ మండప నిర్వాహకులు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో స్వచ్ఛందంగా దుకాణాలు బంద్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఓయూ జెఎసి పిలుపుమేరకు మార్వాడి గో బ్యాక్ రాష్ట్ర బంద్‌కు మద్దతుగా చింతపల్లిలో వర్తక సంఘం ఆధ్వర్యంలో దుకాణదారులు స్వచ్ఛందంగా బంద్ పాటించి, ర్యాలీ నిర్వహించారు. ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు, వి.కే.శ్రీను, వర్తక సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

- పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి డిప్యూటీ కమిషనర్ రవీందర్ రావు
- వెదిరే ఫౌండేషన్ సేవలు అభినందనీయం
- పే స్కేల్ అమలు చేయాలని కమిషనర్‌కు వినతి పత్రం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలనీ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతరలో భాగంగా జరిగిన గ్రామసభ, పనుల జాతర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతూ భూగర్భ జలాలు పెంపొందించడానికి ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టి మన గ్రామంలోని ఇంకే పని చేసినట్లయితే భూగర్భ జలాలు పెరగటానికి అవకాశం ఉంటుందనీ తెలిపారు. గ్రామానికి సేవలు అందిస్తున్న వెదిరే ఫౌండేషన్ సేవలు హర్షనియమని వెదిరే పౌండేషన్ ఉపాధ్యక్షులు వెదిరే విజయేందర్ రెడ్డిని అభినందించారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ వద్ద వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, జడ్పీహెచ్ఎస్, ప్రైమరీ స్కూల్స్‌లో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్) ప్రారంభించారు. గ్రామ పంచాయతీ వీధుల పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న సిబ్బంది జీడిమడ్ల దశరథతో పాటు మహిళలను ఘనంగా సన్మానించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఏపీవోలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల, ఫీల్డ్ అసిస్టెంట్లలకు పేస్కేలు అమలు చేయాలని ఉపాధి హామీ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డిపిఓ కే. వెంకయ్య,ఏపీడి నవీన్, మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి మహమ్మద్ అథర్ పర్వేజ్, వెదిరే ఫౌండేషన్ ఉపాధ్యక్షులు వెదిరే విజయేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వామి, ఇంచార్జ్ ఏపీవో ఇండ్ల నాగరాజు, ఈసీ మల్లేష్, టెక్నికల్ అసిస్టెంట్లు నవనీత, అలివేలు, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామస్తులు మాజీ సర్పంచ్ బోయపర్తి లింగయ్య, శంకు శంకర్ నాంపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## వైద్యాధికారి ధరావత్ రాజేష్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : వానాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెన్ పహాడ్ మండల వైద్యాధికారి ధరావత్ రాజేష్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో సీజనల్ వ్యాధుల్లో నివారణలో భాగంగా నిమ్మల సుగుణమ్మ, షేక్ సమీరిన్, గత కొద్ది రోజులుగా జ్వరం వస్తుండగా రక్తం పరీక్ష కొరకు పంపడం జరిగిందన్నారూ, గ్రామములో ప్రజలకు వైద్య పరీక్షల అనంతరం ఆయన మాట్లాడుతూ పాత కూలర్లు, తొట్లు, మట్టి కుండలు. వాడకం లేని ప్లాస్టిక్ వస్తువులలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని డెంగ్యా మలేరియా టైఫాయిడ్ చికెన్ గున్యా విష జ్వరాల లాంటి వ్యాధులు సోకినప్పుడు మాస్కులు ధరించి వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని ఆయన తెలిపారు. గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో జ్వరం ఆర్టిటి పరీక్షలు నిర్వహించగా కొద్దిమందికి మామూలు జ్వరాలు వచ్చినట్లుగా నిర్ధారించి వారికి మందులను పంపిణీ చేసినట్లు డాక్టర్ రాజేష్ తెలిపారు. వీధుల్లో గృహాలతో పాటు గ్రామంలో ఉన్న ప్రతి నీటి గుంటలు మురికి కూపాల వద్ద డ్రైనేజీల్లో దోమల నివారణ రేణు ఐదు మిల్లి గ్రాములకు 10 లీటర్ల నీటిని కలిపి గ్రామపంచాయతీ సిబ్బంది చేత పిచికారి చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లించి ఆయిల్ బాల్స్ ప్రయోగం గ్రామాలలో గ్రామపంచాయతీ వారు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ వెంకన్న, సూపర్‌వైజర్ వి.వెంకయ్య, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, ఏఎన్ఎం దుర్గా హెల్త్ అసిస్టెంట్ వెంకట రమణ, రమేష్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుమలగిరి ప్రభుత్వ కళాశాలలో సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం లయన్ రామచంద్రయ్య ఆర్థిక సహకారం తో కాలేజీ విద్యార్థులకు బహుమతులు ప్రధానము చేశారు. ఆకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ డాఃమురళీధర్, క్లబ్ ప్రధానకార్యదర్శి లయన్ డాః డి రమేష్ నాయక్ , క్లబ్ ట్రెజరర్ లయన్ బిసుంధర్ ,లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, లయన్ ఐతే శ్రీనివాస్, లయన్ బుక్క శ్రీనివాస్ ,లయన్ నాగచారి, లయన్ సోమేష్ ,లయన్ గిరి గౌడ్, లయన్ గణేష్, కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల లెక్షర్స్, గౌడ సంఘ అధ్యక్షులు జిలకత్తుల రాము గౌడ్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు ప్రగతి సాధన పనుల జాతర ఉద్దేశం

## – కోదాడ ఎమ్మెల్యే నల్లమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి





మునగాల, మేజర్‌న్యూస్ : మునగాలమండలంలోనిగ్రామపంచాయతీలు, అంగన్వాడీలు, రోడ్లు, గ్రామీణ ప్రాంతాల సమస్యలను పరిష్కరించడం కోసం పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో పనుల జాతర ఘనంగా ప్రారంభం అయింది.లక్షకు పైగా పనుల జాతర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆద్వర్యంలో గత ఏడాది,అక్టోబర్ నుండి అక్టోబర్ వరకు,నిర్వహించిన పనులను ప్రారంభోత్సవాలు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పనుల జాతర కింద చేపట్టిన పనులకు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. కాగా ఈ సారి మండల వ్యాప్తంగా 82 లక్షల 14 వేల 890 రూపాయిలతో లక్షకు పైగా పనులను చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. గ్రామాలలో ప్రజలకు ఉపాధి కల్పనతో పాటూ ప్రగతి సాధన పనుల జాతర ఉద్దేశ్యమని పేర్కొన్నారు. మొత్తం82,14,890 లక్షల రూపాయలతో లక్ష పైగా పనులకు శ్రీకారం చుట్టారు. పనుల జాతర తో పాటుగా ఉపాధి హామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా వంటి కీలక విభాగాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే పనులను కూడా ప్రారంభించనున్నారు. ప్రజా ప్రతినిధులు సక్సెస్ చేయాలన్న ఉత్తం పద్మావతి రెడ్డి ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు, గ్రామీణ అభివృద్ధికి ఈ పనుల జాతర కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇది రాజకీయాలకు అతీతమైన పండుగ అని ఈ పనుల జాతరలో పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు అందరూ పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గం ఉన్న అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు సక్సెస్ చేయాలని కోరారు. పల్లెల్లో ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు, ఉపాధి అవకాశాల కల్పనకు, జల సంరక్షణకు, వ్యవసాయ అభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదం చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రతినిధులందరూ రాజకీయాలను పక్కనపెట్టి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, రాష్ట్ర అభివృద్ధికి పనుల జాతర బాటలు వేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈవో శిరీష, ఆర్డీవో సూర్యనారాయణ, మండల తాసిల్దార్ చంద్రశేఖర్, మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, ఏపీవో శైలజ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు,ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, ప్రాథమిక వైద్యాధికారి రవీందర్, ఎంపీఓ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, మునగాల మాజీ సర్పంచ్ చింతకాయలు ఉపేందర్, ఉప్పుల జానకి రెడ్డి కొలిశెట్టి బుచ్చి పాపయ్య,మండవ శ్రీనివాస్ ,గుండు నాగేశ్వరరావు, శెట్టి గిరి, అక్కినపల్లి రవి, అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ మ్యాట్లు, తదితరులు పాల్గొన్నారు.

# డా. బి. ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్లు పొందేందుకు ఈ నెల 30వ తేదీ వరకు గడువు

## – అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరక్టర్ ధర్మానాయక్



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి 20205-2026 సంవత్సరానికి డిగ్రీ, ఫీజీ కోర్సులలో అతి తక్కువ ఫీజులతో అడ్మిషన్లు పొందేందుకు ఈ నెల 30వ తేదీ చివరి గడువు ఉందని యూనివర్సిటి జాయింట్ డైరక్టర్ డాక్టర్ బి.ధర్మానాయక్ తెలిపారు.శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్టడీ సెంటర్‌లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులో దేశంలో ఏ యూనివర్సిటీ అందించని ఉన్నత విద్యను కేవలం బి.ఆర్.ఓయులో బిఏ,బికామ్,బియస్సీ, ఎంఏ,ఎంకామ్,ఎంఎస్సీ డిప్లోమా కోర్సులలో చదువుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.అడ్మిషన్లన్లు పొందేందుకు ఇంటర్మీడి యట్ తత్సమానమైన రెండు సంవత్సరాల ఐటిఐ, ఓపెన్ ఇంటర్, 10+2 కోర్సు చదవిన వాళ్లు పాలిటెక్నిక్ కోర్సులో ఉత్తీర్ణులైన విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవచ్చన్నారు. వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకుని మీరు ఎంచుకున్న స్టడీ సెంటర్‌లో సంప్రదించాలన్నారు. సర్టిఫికెట్స్ పరిశీలన చేయించుకున్న తరువాత ట్యూషన్ ఫీజు చెల్లించవచ్చన్నారు. బిఏ,బికామ్,బియస్సీ తృతీయ,ద్వితీయ సంవత్సర విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజు చెల్లించాలన్నారు. డిగ్రీ, పీజీ రెండవ, మూడవ సంవత్సర విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజు చెల్లించాలన్నారు.అడ్మిషన్ల ప్రక్రియలో ప్రతి సంవత్సరం ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో ఉంటుందని, అదే స్ఫూర్తిని అందరూ కొనసాగించి అత్యధిక మంది అర్హులైన వారు అడ్మిషన్ చేసుకునేలా చూడాలన్నారు. సమావేశంలో యూనివర్సిటి జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కంభంపాటి యాదగిరి, సెంటర్ కో ఆర్డినేటర్ బాలరాజు, భూక్యా సైదా, కౌన్సిలర్లు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద భూమిపూజ




నేరేడుచర్ల,మేజర్‌న్యూస్: మండలంలోని పెంచికల్ దిన్నె గ్రామంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథ కం కింద పనుల జాతరలో భాగంగా పశువుల కొట్టాలు, గ్రామపంచాయతీ భవనాలు,అంగన్‌వాడి భవనాలు నిర్మించుకున్న వాటికి ప్రారంభోత్సవాలు, కొత్తగా నిర్మించుకునే వారికి భూమి పూజా కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఏపివో, టీఏ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయభరోసా ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందో ప్రకటించాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: భూమి లేని వ్యవసాయ కార్మికులకు ఇందిరిమ్మ ఆత్మీయ భరోసా ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందో ప్రకటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని అమరవరం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలు ఆయన తెలుసుకుని మాట్లాడారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అ ధికారంలోకి వచ్చిన వెంటనే భూమిలేని పేదలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథఖం ద్వారా రూ.12వేలు ఆర్థిక సహాయం అందచేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికి ఇచ్చిన హామీని అమలుఎ చేసిన పాపాన పోలేదన్నారు. ఒంటరి మహిళలకు రూ.2500లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలోపే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ భూములన్నింటిని పేద వ్యవసాయ కార్మిక కుటుంబాలకు పంచి ఇవ్వాలన్నారు.అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్లు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలో రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు.ఉపాధి కూలీలకు పనిదినాలు 200 రోజులకు పెంచాలని, రోజుకు కూలీ రూ.600 ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచి నెలవారీగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సైదా, లింగమ్మ, భద్రమ్మ,గోవిందమ్మ,అంజమ్మ,వీరమ్మ,ఉపేంద్ర, వెంకటరమణ,లక్ష్మీ, క నకదుర్గ,వీరకుమారి పాల్గొన్నారు.

# వ్యక్తిగత పనులకు ఆర్థిక తోడ్పాటు



గరిడేపల్లి,మేజర్‌ణ్యూస్: ఉపాధి హామీ పథకంలో ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసాలో భాగంగా వ్యక్తిగత పనులకు ఆర్థిక తోడ్పాటు అందించడం జరుగుతుందని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ ప్రసాద్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా పథకం కింద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో నూతనంగా తయారైన పశువుల కొట్టాలను లబ్ధిదారులైన గుండు కళమ్మ, మండవ శాంత చేత ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 32 గ్రామపంచాయతీలలో ఈ కార్యక్రమం జరుగుతుందని, గ్రామపంచాయతీ నందు గ్రామసభను ఏర్పాటు చేసి పనుల జాతర -2025 గురించి వివరించారు. ఉపాధిహామీ పథకంలో అధిక పనిదినాలు పనిచేసిన వారిని , గ్రామపంచాయతీలో మంచిగా పనిచేసిన మల్టీపర్పస్ వర్కర్‌ను గుర్తించి సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో ఎంపిడివో సరోజ, ఏపివో సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్,పిఏసిఎస్ చైర్మన్ పెండెం ముత్యాలుగౌడ్, డైరక్టర్ గట్టికొప్పుల లక్ష్మారెడ్డి, మాజీ పీఏసిఎస్ చైర్మన్ బండా నర్సిరెడ్డి, టీఏ శిరీష, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఎఫ్ఏ సరిత, బిల్ కలెక్టర్లు న ర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకన్న, సతీష్, గ్రామస్తులు,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

## – బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్‌గౌడ్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్ న్యూస్: పట్టణ బిజెపి నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు బిజెపి పట్టణ అధ్యక్షులు కొండా హరీష్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు బిజెపి నాయకుల, కార్యకర్తల ఇండ్లకు వెళ్లి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా హరీష్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గో బ్యాక్ మార్వాడి అనే నకిలీ ఉద్యమం నడుస్తుందని ఇది ఒక వర్గం వారిని ప్రోత్సహించి వారి ఓటు బ్యాంకు కొరకు ప్రత్యేకించి హిందూవులను విడదీయాలనే కుట్రలో భాగంగా చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఎవరైనా ఎక్కడైన కులాలు, మతాలకు అతీతంగా ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకోవచ్చని ఇది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దీనిని ప్రశ్నించినందుకు బిజెపి నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని బిజెపి కార్యకర్తలను భయపెట్టాలని చూస్తోందన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన తెలిపారు. అరెస్టు అయిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు హరీష్‌గౌడ్ ,జిల్లా నాయకులు ధేనుమకొండ రామరాజు, ఇంటి రవి, గుండా గోపి, నాగరాజు,పులి నరసింహా రావు, రంగనాథ్, రామారావు, కొప్పెర సాయి ఉన్నారు.

# అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలం కరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలం కృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 28,78,887.

# బ్యాంకుల్లో పెరిగిపోతున్న రుణభారం రైతులు భరించబోరు

## కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కాసాల వెంకట్ రెడ్డి

నలగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ హామీ ఇచ్చి,రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో హామీ నిలబెట్టుకోలేనందున బ్యాంకుల్లో రైతుల యొక్క పంట రుణం పెరిగిపోతుందని, పెరిగిపోతున్న రుణ భారాన్ని రైతులు భరించబోరని ఈ విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కాసాల వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం కాసాల వెంకట్ రెడ్డి నల్గొండ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షలతో పాటుగా బ్యాంకుల్లో పెరిగిన వడ్డీ డబ్బులు కలుపుకొని మొత్తం సొమ్మును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ విషయమై రైతుల పక్షాన తమ పోరు ఆపబోమన్నారు.నల్గొండ అసెంబ్లీ కన్వీనర్ బిక్షమాచారి, బిజెపి జిల్లా కౌన్సిలింగ్ మెంబర్స్ బొమ్మకంటి సైదులు పులకరం బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# సతీష్ మ్యూజిక్ అకాడమి మహిళా డప్పు బృందం నేటి యువతకు ఎంతో ఆదర్శం





గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన అమర వరపు సతీష్ పేద కుటుంబంలో పుట్టి సాంస్కృతిక కళలపై మక్కు పెంచుకుని తమ తల్లిదండ్రుల వారసత్వంగా వస్తున్న డప్పు వాయిద్యం చులకనగా చూడకుం డా అందరిలా కాకుండా తన లక్ష్యాన్ని డప్పు వాయిద్యం అనేక రకాలుగా సాధన చేసి తను కొందరి మహిళలకు శిక్షణ ఇచ్చి అంచలంచెలుగా ఎదుగుతూ పలువురు ప్రశంసలు పొందుతూ ప్రభుత్వ, ప్రైవేట్ సాంస్కృతిక కార్యక్ర మాల్లో పాల్గొంటూ రాష్ట్ర. జాతీయ కార్యక్రమాల్లో భాగంగా గణతంత్ర దినోత్సవంలో పాల్గొని తన మహిళా డప్పు బృందంతో అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చి ప్రభుత్వ సత్కారాలు పొందుతూ, అవార్డు పొందుతూ చిన్న మారుమూల గ్రామం నుండి ఢిల్లీ వరకు ఎదిగిన డప్పు సతీష్‌కు ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలానికి చెందిన యువకెరటం నేటి యువతరానికి ఎంతో ఆదర్శంగా నిలిచారు.

# కొంపల్లి గ్రామ పంచాయతీ వర్కర్ జీడిమడ్ల దశరథకు సన్మానం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతరలో భాగంగా శుక్రవారం మండలంలోని కొంపల్లిలో జరిగిన గ్రామసభ, పనుల జాతర ప్రారంభోత్సవ కార్యక్రమానికి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి డిప్యూటీ కమిషనర్ రవీందర్ రావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో కొంపల్లి గ్రామంలో వీధుల పట్ల నిబద్ధత, అంకిత భావంతో పనిచేస్తున్న జీడిమడ్ల దశరథను ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషన ర్‌చే ఘనంగా సన్మానించబడ్డ దశరథను మండల అధికారులు, వేదిరే ఫౌండేషన్ ఉపాధ్యక్షులు వెదిరే విజయేందర్ రెడ్డితో పాటు గ్రామస్తులు మాజీ సర్పంచ్‌లు బోయపర్తి లింగయ్య, జాల వెంకటేశ్వర్లు, శంకు శంకర్, కృష్ణ అభినందించారు.



# అతడు సామాన్యుడు.. టుబాకో కంట్రోల్ "హీరో"

## పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్‌మెంట్ డిటీ మాచన రఘునందన్‌కు అనుపమాన గౌరవం

## సార్‌నో స్మోకింగ్ ప్లీజ్...



చింతపల్లి, మేజర్‌న్యూస్ : అతను చరిత్ర సృష్టిస్తా.! అని అనుకో లేదు. కానీ అతని కృషి, పట్టుదల అలుపెరగని పోరాటం ఫలితంగా జాతీయ స్థాయిలో ఓ అత్యున్నత అవార్డు అతన్ని వరించింది."సార్ నో స్మోకింగ్ ప్లీజ్" అని 22 ఏళు గా చేసిన ప్రార్ధన కు యావత్ భారతం అవాక్కయింది. మిస్టర్ మాచన రఘునందన్ యు అర్ ఎ టుబాకో కంట్రోల్ "హీరో" అని పేర్కొంది. రఘునందన్ ఫోటో ను స్టాంప్ గా తీర్చి దిద్ది, ఓ వ్యక్తి హీరో ఎలా అయ్యారు, అంతర్జాతీయ స్థాయిలో ఎందరో టుబాకో కంట్రోల్ హీరోలతో సరిస మానంగా చేరాడు. అని చెప్పడానికి ఓ అంతర్జాతీయ సంస్థ రఘునందన్ గురించి ఎంతో సమయాన్ని వెచ్చించింది అంటే అది అంత ఆషా మాషి కాదు. ఎక్స్ట్రార్డినరీ. అసాధారణం. ఓ సామాన్యుడు తన అసామాన్య కృషి తో సాధించిన ఫలితం. కొందరు తమ కష్టంతో చరిత్రలో నిలుస్తారు. కానీ, నిశ్శబ్దంగా,ఎటువంటి హడావుడి లేకుండా సమాజానికి సేవ చేసే నిజమైన హీరోలు చాలా అరుదు.అలాంటి అరుదైన వ్యక్తిత్వం, ధూమపానం మరియు పొగాకు నియంత్రణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి మాచన రఘునందన్. ఒక ఉద్యోగి గా..డిప్యూటీ తాసిల్దార్‌గా నౌకరీ చేస్తున్న వ్యక్తి విలాసవంతమైన జీవితాన్ని కాదని, సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించడం దేశ చరిత్ర లో నే ప్రథమం.ఒక అసాధారణ నాయకుడు రఘునందన్. వైద్య వృత్తికి సంబంధం లేకపోయినా, పొగాకు నియంత్రణ కోసం 22 సంవత్సరాలుగా అవిశ్రాంతంగా పోరాడుతున్న ఆయన కృషిని అంతర్జాతీయ వేదిక రిసోర్స్ సెంటర్ ఫర్ టొబాకో కంట్రోల్ (ఆర్ సి టి సి)గుర్తించి,ఆయనకు దేశం లో పొగాకు నియంత్రణ లో నే అత్యున్నత స్థాయి గౌరవం ఇచ్చింది. "హీరో" అవార్డును ప్రదానం చేసింది. ఇది కేవలం ఒక వ్యక్తికి లభించిన గౌరవం కాదు, ఇది నిస్వార్థ సేవకు, అంకితభావానికి, సమాజం పట్ల ఉన్న బాధ్యతకు లభించిన గుర్తింపు. సాధారణంగా, ఈ అవార్డు వైద్యులకు మాత్రమే లభిస్తుంది. కానీ, రఘునందన్ తన నిస్వార్థ సేవతో, ఈ సంప్రదాయాన్ని బద్దలు కొట్టారు. దేశవ్యాప్తంగా ఎంపికైన 15 మంది లో "మాచన" మాత్రమే వైద్యేతరుడు, దక్షిణాది రాష్ట్రాల నుంచి ఎంపికైన ఏకైక వ్యక్తి. మాచన రఘునందన్ అనే పేరు ఇకపై ఒక అధికారి పేరు మాత్రమే కాదు, పొగాకు మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడిన ఒక విప్లవ వీరుడి పేరు. ఆయన పొందిన "హీరో" అవార్డు కేవలం ఒక బహుమతి కాదు, నిస్వార్థ సేవకు లభించిన కిరీటం. ఆయన జీవితం, రేపటి తరం కోసం ఒక ఆదర్శం, ప్రేరణ. రఘునందన్ సృష్టించిన ఈ "నిశ్శబ్ద విప్లవం" భవిష్యత్ తరాలకు ఒక ప్రేరణగా నిలుస్తుంది. ఆయన చేసిన సేవలు, మన చుట్టూ ఉన్న సమాజాన్ని మంచిగా మార్చడానికి మనలో ప్రతి ఒక్కరూ ఎలా కృషి చేయాలో తెలియజేస్తాయి. రఘునందన్ వంటి నిజమైన హీరోలు సమాజంలో ఉన్నంత కాలం, ఆశ, స్ఫూర్తి ఎప్పటికీ సజీవంగా ఉంటాయి. ఆయన కృషికి, అంకితభావానికి మనం ఎంత ప్రశంసించినా తక్కువే.

# ఘనంగా ప్రారంభం అయిన పనుల జాతర కార్యక్రమం

## - ఊకొండిలో ప్రారంభించిన ఇంచార్జీ తహసీల్దార్ నేలపట్ల నరేష్

## - రత్తిపల్లిలో ప్రారంభించిన మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్





మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర -2025 కార్యక్రమంను శుక్రవారం మునుగోడు మండలంలో అన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంచార్జ్ తహసీల్దార్ నెలపట్ల నరేష్ ఊకొండిలో ప్రారంభించగా, మండల మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి మండల కేంద్రంలో, రత్తిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ ప్రారంభించారు. రైతులకు ఉపయోగపడే క్యాటిల్ షెడ్లు, కోళ్ల మేకల షెడ్లు, వర్షపు నీటిని ఒడిసి పట్టే కమ్యూనిటీ సోక్ పిట్‌లను ఏర్పాటు చేసుకోవాలని గ్రామ సభ నిర్వహించి కొత్త పనులను గుర్తించారు. గ్రామంలో అవసరం ఉన్న చోట ప్రతి ఇంటి దగ్గర మురుగునీరు బయటికి రాకుండా ఇంకుడుగుంత ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం నాలుగువేల రూపాయలు చెల్లిస్తుందని గ్రామ సభలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చిత్రం రమేష్, గుడిసె శ్రీకాంత్, కట్ట గీత, కోట్ల సరిత, సోమనబోయిన శ్రీనివాస్, సిలువేరు వెంకటేష్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రజలు పాల్గొన్నారు.

